# విషాదహాస్యం

## - సాదత్ హసన్ మంటో

**1947 –**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. అంతేకాదు దేశవిభజన జరిగింది. మతమౌఢ్యం తలెత్తింది. హత్యలు, దోపిడీలు, మానభంగాలు యధేచ్ఛగా సాగాయి...

ఆధునిక ఉర్దూ కధాసాహిత్యానికి వైతాళికుడు సాదత్ హసన్ మంటో (1912-55).

మతకల్లోలాల్ని కళ్ళారా చూసే అవకాశం ఆ మహారచయితకు కలిగింది. విన్నవి, కన్నవి సంఘటనల ఆధారంగా చిన్న చిన్న హాస్యకథలు రాశాడు. ఈ హాస్యం వెనకాల విషాదం ఉంది. జాలి ఉంది. బాధ ఉంది. అన్నింటికీ మించి మతమౌఢ్యం మీద అసహ్యత ఉంది.

జ్యోతి పాఠకులకోసం వీటిని సేకరించి, అనువదించి మాకు అందజేసిన భద్రరావ్ పమ్మికి కృతజ్ఞులం. వీటిపై పాఠకుల అభిప్రాయాలను కోరుతున్నాం.

ఎడిటర్.

**కూలి:**

ఆ బజారులో అల్లర్లు తీవ్రమయి మొదలయ్యాయి, కనిపించిన ప్రతిదుకాణాన్ని దోచుకుంటున్నారు. కొట్లు తగులబెడుతున్నారు మంటలు, పొగ, హడావుడి

పోలీసులువచ్చారు. ఆపొగలో వాళ్ళకేదో స్పష్టంగా కనబడ్డంలేదు వాళ్ళు బరాలు కాలుస్తున్నారు, దూరంగా పొగ అవతలవైపు ఓ కాశ్మీరీకూలీ పరుగెత్తున్నాడు, అతని వీపుమీదబరువైనమూట ఉంది.



బూ గాలచప్పుడు వినిపించినకొద్దీ ఇంకా ఇంకా పరుగెడుతున్నాడు, ఏం చెయ్యాలో తెలియక ఒకపోలీసు పిస్టల్ తీసి కాల్చాడు. గుండు కూలీకితగిలింది. వీపుమీద మూట కిందపడిపోయింది. గాయంలోంచి రక్తం కారుతుంది. ఓసారి గాయంవేపు చూసుకుని మళ్ళీమూట వీపు మీద వేసుకుని పరిగెత్తడం మొదలెట్టాడు. పోలీసులు వెంటబడిపట్టుకుని స్టేషన్‌కుతీసుకెళ్ళారు. "మిగతావాళ్ళు ఖరీదైనవస్తువులన్నీ దోంగిలించారు. నేనుబియ్యం మాత్రమే తీసుకున్నాను, ఏడు, పదిరోజులు కడుపునిండా అన్నం తినొచ్చుకదాని- నన్ను వదిలెయ్యండి అని మళ్ళీబతిమాలాను.

పోలీసులు వినిపించుకోలేదు.

"అయితేసరే- బియ్యంమూట మీరుంచేసుకోండి. మూటమోసినందుకు నాకు కూలి ఇప్పించండి- నాలుగణాలు ఇస్తే నేనెళ్ళిపోతాను" అని నుదుటిమీద చెమటతుడుచుకుంటున్నాడు.

**రాంరాం:**

అల్లరిమూక అటుతిరిగి, ఇటుతిరిగి సర్ గంగారాం విగ్రహం వైపు వచ్చారు. విగ్రహాన్ని లాఠీలతోకొట్టారు. దానిమీద రాళ్ళువిసిరారు ఒకడు విగ్రహం ముఖం మీద తారుపూశాడు, మరొకడు పాతచెప్పులతో దండతయారుచేసి విగ్రహానికి వెయ్యబోతున్నాడు.

అంతలో చేతిలో చెప్పులదండ ఉన్న అతనికి తుపాకిగుండు తగిలింది. అతను కిందపడిపోయాడు. పోలీసులు అతన్ని వెంటనే సర్ గంగారాం ఆసుపత్రిలో చేర్చారు.



**అమాయకత్వం:**

ట్రిగ్గర్ నొక్కాడు. పిస్టల్ పేలింది. కిటికీలోంచి తొంగిచూస్తున్న మనిషి నేలకూలాడు.

కాసేపుండి మళ్ళీ ట్రిగ్గర్ నొక్కాడు. పేలింది.

నీళ్ళు మోసుకుని వెడుతున్నతను నేలకూలాడు.

మూడోది.... గోడలో దూరింది.

నాలుగోది వెళ్ళి ఓ ముసలామెకి తగిలింది. కనీసం అరుపైనా లేకుండా

ఆమె చచ్చిఊరుకుంది.

అయిదు, ఆరు బుల్లెట్ లు గురి తప్పాయి. ఎవరికీ తగల్లేదు. కాలుస్తున్న వాడికి కోపం వచ్చింది. అతనికంటికి ఓ చిన్నపిల్ల రోడ్‌మీద వెళుతూ కనిపించింది. అతను పిల్లకేసి గురిపెట్టాడు.



"అరె- ఏం చేస్తున్నావ్!" పక్కవాడు అడిగాడు.

"ఏం?"

"నీ పిస్టల్లో గుళ్ళులేవు తెలుసా?"

"నువ్ వోర్రీకయ్- ఆ విషయం ఆ పిల్లకి తెలియదు."

## ఆరోపణ:

"ఏయ్-బ్లాక్‌మార్కెట్ రేటు పుచ్చుకుని కల్తీ పెట్రోలు ఇచ్చావు- ఒక్క షాపూ అంటుకుని చావలేదు."




## ఆహ్వానం:


ఆ బజారంతా తగులబడి పోయింది. ఒక్కషాపు మాత్రం కాలిపోకుండా మిగిలింది. ఆ షాపుముందున్న బోర్డుమీద ఇలారాసుంది.

"భవన నిర్మాణానికి కావలసిన సరుకులన్నీ ఇక్కడలభించును."

## ముందుచూపు

ఓ హోటల్ ముందు అల్లరిజరిగింది వెంటనే ఓ పోలీసు జవాన్ని అక్కడికి పంపారు. తర్వాతరోజు ఓ షాపుముందు గొడవజరిగింది! పోలీసునిహోటల్నుండి షాపుదగ్గరకి మార్చారు. ఆ అర్ధరాత్రి ఓ లాండ్రీముందు మరో గొడవ జరిగింది. పోలీసుని షాపునుంచి లాండ్రీదగ్గరకి మార్చారు.

పోలీసుజవాను బాగాఆలోచించి "సార్- తర్వాత గొడవ ఎక్కడ జరుగుతుందో అక్కడ నాకు డ్యూటీ ఇవ్వవే వెయ్యండి." అనడిగాడు.




## హా స్వీటీ!

జనం దోచుకున్న వస్తువుల్ని తిరిగి లాక్కోడానికి పోలీసులు ప్రతిఇల్లూ గాలిస్తున్నారు. జనం భయపడి రాత్రిళ్ళు తమంతతామే వస్తువుల్నివీధిలో పడేస్తున్నారు. కొందరు దోచుకున్న వస్తువుల్ని పొరుగూళ్ళకు తరలిస్తునారు.

ఒకడు కిరాణాకొట్టునుంచి రెండుబస్తాలపంచదార దోచుకున్నాడు. రాత్రిపూట ఓ పంచదారబస్తా నూతిలోపడేసాడు. కొంతసేపుపోయాక రెండోబస్తానూతిలోకి వదిలేస్తూ తనుకూడా నూతిలో పడిపోయాడు.

అతని కేకలువిని జనంమూగారు. ఇద్దరు మనుషులు ధైర్యంచేసి నూతిలోకి దిగి- అతన్నిబైటికితీశారు కొన్నిగంటల తర్వాత అతను చనిపోయాడు.


మర్నాడు నూతిలోంచి నీళ్ళు తోడుకున్న వారి ఆనందానికి హద్దులేదు నీళ్ళు తియ్యగా ఉన్నాయి. ఆ రాత్రి వారంతా అతని సమాధిదగ్గర దీపంపెట్టారు.



## నీలోసగం-నాలోసగం

ఒకతను ఏందొరుకుతుందాని వెతుకుతున్నాడు. చివరికి ఓ పెద్దచెక్కపెట్టి అతని కంటబడింది. దాన్ని ఎత్తుదామనుకున్నాడు కాని ఒక్క అంగుళం కూడా లేవలేదు.

ఏమీ దొరకని మరొకడు అక్కడికి వచ్చి "నీకు సాయం చెయ్యనా!" అనడిగాడు.



## విశ్రాంతి:

"వాడుచావలేదు- చూడు ఇంకాఊపిరి పీలుస్తున్నాడు."

"పోనీరా- నాకింక ఓపికలేదు.